సీఎఫ్ఓల సదస్సులో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ 'ఏఐ' హబ్

- 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లతో వేగంగా అభివృద్ధి

దిశ, తెలంగాణ బ్యూరో:

ఏఐ ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతున్నదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. శనివారం బాచుపల్లిలో నిర్వహించిన సీఎఫ్ఓల సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ ప్రపంచంలోనే బలమైన ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందిందన్నారు. పలు ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నగరంలో భారీ టెక్నాలజీ, అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని, నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు 3 లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ఐటీ రంగం ఎగుమతులు ఏడాదికి 40 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని, డిజిటల్ యుగంలో సీఎఫ్ఓల పాత్ర మరింత కీలకంగా మారిందని వివరించారు.

బీఆర్ఎస్ ఉచ్చులో పడొద్దు

దిశ, తెలంగాణ బ్యూరో:

అభివృద్ధి చేయాలనే సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖను నిర్వహిస్తున్నారని, తమ ప్రభుత్వ ప్రియార్టీ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ విద్యావ్యవస్థను ధ్వంసం చేస్తే రేవంత్ గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ టీచర్లు బీఆర్ఎస్ ఉచ్చులో పడొద్దని కోరారు. టీచర్ల గౌరవాన్ని కేసీఆర్ తగ్గించారని, కాంగ్రెస్‌పై బీఆర్ఎస్‌కు ఎందుకు అంత అక్కసు? పేద పిల్లలకు చదువు అందిస్తే ఎందుకు కడుపుమంట? ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేయడం తప్పా? అని ప్రశ్నించారు.

లక్ష ఇళ్లు రెడీ

రిజిస్ట్రేషన్ పోర్టల్ పోస్టర్ విడుదల చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అధికారులు

- మార్చి 31లోగా గృహప్రవేశాలకు సిద్ధం
- 'టీజీహెచ్‌బీఆర్' పోర్టల్ ప్రారంభం
- 99 రోజుల్లో 5వేల రిజిస్ట్రేషన్లు పూర్తిచేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటన

దిశ, తెలంగాణ బ్యూరో:

ప్రజాపాలన-ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న 5 వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. టీజీహెచ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్, టీజీహెచ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేలా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో దాదాపు 5వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉన్నట్లు తెలిపారు. పూర్తి సమాచారం పోర్టల్‌లోనే ఉంటుందని, రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధ్రువీకరణ, లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

లక్ష ఇళ్ల గృహప్రవేశాలు

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు 3.60 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఇందులో లక్ష ఇండ్లకు ఈ నెల 31లోగా గృహప్రవేశాలు చేయనున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. త్వరలోనే గృహప్రవేశాలకు అనుకూలమైన తేదీలను అధికారికంగా తెలియజేస్తాం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ఒక బెంచ్ మార్క్‌గా నిలవబోతుందన్నారు. పూరిగుడిసెలున్న పేదలకు ప్రాధాన్యత ఇచ్చి వారికి ఇళ్లను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీల సూచనలతో మార్చి 31లోపు అన్ని గ్రౌండింగ్ అయ్యేలా యుద్ధప్రాతిపదిక చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ సామగ్రి ధరలపై నియంత్రణ కమిటీలు చురుకుగా పనిచేయాలని సూచించారు. ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల ద్వారా బ్రిక్ యూనిట్లను ప్రోత్సహించాలని తెలిపారు. చిన్న చిన్న కారణాలతో బిల్లులు నిలిపివేయొద్దని, తక్షణమే వాటిని క్లియర్ చేయాలని లేని పక్షంలో అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ నెలఖరులోగా పెండింగ్ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే 'టీజీహెచ్‌బీఆర్'పోర్టల్ ప్రారంభించిన ఆయన.. బ్రోకర్లు, మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా లబ్దిదారులే సులభంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని ప్రకటించారు. అలాగే ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలపై కూడా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

అనర్హత పిటిషన్ల విచారణ పూర్తి

- దానం, కడియం తీర్పును రిజర్వ్‌లో పెట్టిన స్పీకర్

దిశ, తెలంగాణ బ్యూరో:

తెలంగాణ రాజకీయాల్లో గత కొంత కాలంగా చర్చనీయాంశంగా మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ అంశం తుది అంకానికి చేరింది. ఇప్పటికే ఎనిమిది ఎమ్మెల్యేలపైన దాఖలైన పిటిషన్ల విచారణ చేపట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్.. వారిపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేసి క్లీన్ చిట్ ఇచ్చారు. అయితే ఇటీవలే స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్‌పై కూడా విచారణ పూర్తి చేసిన స్పీకర్.. శనివారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ దాఖలైన పిటిషన్ల మౌఖిక విచారణను తన చాంబర్‌లో చేపట్టారు. ఎమ్మెల్యే, పిటిషనర్లు, బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేల తరుపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. దీంతో దానంపై చేపట్టిన విచారణ సైతం ముగిసిందని స్పీకర్ స్పష్టం చేశారు. అయితే వీరిద్దరి తీర్పును రిజర్వ్‌లో పెట్టగా ఏం జరుగుతుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

ఎంత మొరిగినా లాభం లేదు

- కేటీఆర్, హరీశ్ రావును ప్రజలు పట్టించుకోరు
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు

దిశ, తెలంగాణ బ్యూరో:

కేటీఆర్, హరీశ్ రావు రోజు మొరిగినా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. వారిద్దరూ ఢిరికే మాట్లాడినంత మాత్రాన ప్రభుత్వం పడిపోదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో ఉండకూడదని వారు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అధికారం తమకు శాశ్వతంగా ఉంటుందని భావించి, ప్రగతి భవన్‌కట్టి ప్రగతిలేని పాలన అందించారని విమర్శించారు. పదేళ్లలో ఎన్నో చీకటి జీవోల ద్వారా రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, అదంతా ప్రజలకు తెలుసు అన్నారు. ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి యంత్రాంగం మొత్తం శ్రమిస్తుందన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం బంద్ చేయాలని సూచించారు.

మందకృష్ణ మనువాది

- బీజేపీ కోసం సీఎం రేవంత్‌పై బురద చల్లుతున్నారు
- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

దిశ, తెలంగాణ బ్యూరో:

బీజేపీ కోసం సీఎం రేవంత్ రెడ్డిపైన మందకృష్ణ మాదిగ బురద చల్లుతున్నారని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తలవంచలేదని, వర్గీకరణ కోసం అసెంబ్లీ నుంచి కూడా సస్పెండ్ అయ్యారంటూ దుయ్యబట్టారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ప్రీతం.. వర్గీకరణ చేసిన సీఎంపై కృష్ణ మాదిగకు ఎందుకు కృతజ్ఞత లేదని ప్రశ్నించారు. మందకృష్ణతో పరేడ్ గ్రౌండ్‌లో సింహగర్జన పెట్టమని రేవంత్ సలహా ఇచ్చారని, ఆ సభ ఖర్చు మొత్తం సీఎం భరించారని తెలిపారు.

వైఖరి మార్చుకో

బీజేపీ పాలిత ప్రాంతాల్లో వర్గీకరణ ఎందుకు అమలుకావడం లేదో మందకృష్ణ సమాధానం చెప్పాలన్నారు. 'కేసీఆర్ దళితుల భూములు గుంజుకున్నప్పుడు మందకృష్ణ ఎక్కడున్నాడు? బీజేపీ 13 రాజ్యసభ స్థానాల్లో ఇద్దరు దళితులకి అవకాశం ఇస్తే.. కాంగ్రెస్ 5 రాజ్యసభ స్థానాల్లో ఇద్దరు దళితులకు అవకాశం ఇచ్చింది. కృష్ణ అన్న తన వైఖరి మార్చుకోవాలని ఒక తమ్ముడిగా కోరుతున్నా. అంబేద్కర్ వాదాన్ని వదిలేసి మందకృష్ణ మనువాదాన్ని మోస్తున్నారు. బీజేపీ కోసం ఆయన దళిత జాతికి ద్రోహం చేస్తున్నారు' అంటూ ప్రీతం ఆరోపించారు. ఇక వర్గీకరణ ఉద్యమం ఎమ్మార్పీఎస్ మొదలు పెట్టలేదని, వర్గీకరణ చేయాలని 1965లోనే లోకూర్ కమిషన్ తేల్చి చెప్పిందని గుర్తు చేశారు. ఇక కోదాడ లాకప్ డెత్ అంశంలో సీఐని సస్పెండ్ చేశామని, ఆ కేసు విచారణ జరుగుతోందని, దోషులకు శిక్ష పడుతుందన్నారు.

విజయ పేరుతో కల్తీ పాలు

- ఏపీలో విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటాం
- చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి హెచ్చరిక

కల్తీ పాల ప్యాకెట్ చూపిస్తున్న చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

దిశ, సికింద్రాబాద్:

తెలంగాణలో విజయ డెయిరీ పేరుతో కల్తీ పాలు, పాల ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ విజయ డెయిరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి హెచ్చరించారు. లాలాపేట లోని విజయ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ విజయ డెయిరీ ఎండీ చంద్రశేఖర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత విజయ డెయిరీ కార్యకలాపాలు రెండు రాష్ట్రాలుగా విడిపోయాయని, అయితే ఏపీలో విజయ డెయిరీ బ్రాండ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మార్కెట్‌లో విజయ బ్రాండ్ పేరుతో నకిలీ ఉత్పత్తులు విక్రయిస్తూ వినియోగదారులను గందరగోళానికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. కొన్ని సంస్థలు రైతుల నుంచి పాలు సేకరించకుండానే విజయ బ్రాండ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నాయన్నారు. ఇలాంటి కల్తీ ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యానికి హానికరమని, వాటిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

రోజుకు 4లక్షల లీటర్లు

ప్రస్తుతం విజయ డెయిరీ ద్వారా రోజుకు సుమారు 4లక్షల లీటర్ల పాలను రైతుల నుంచి సేకరించి వినియోగదారులకు నాణ్యమైన పాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ నగరంలో ప్రతినెల సుమారు 100 టన్నుల నెయ్యి విక్రయిస్తున్నట్లు చెప్పారు. అయితే మేఘన ఫుడ్స్ అనే ప్రైవేట్ సంస్థకు ఏపీ ప్రభుత్వం ఫ్రాంచైజ్ ఇచ్చిందని, కొన్ని పాల ఉత్పత్తుల ప్యాకెట్లపై వివరాలు స్కాన్ చేస్తే ప్రైవేట్ కంపెనీల వివరాలు కనిపిస్తున్నాయని చెప్పారు. దీంతో వినియోగదారుల్లో అయోమయం నెలకొందని, ప్రజలు నిజమైన తెలంగాణ విజయ పాలు, పాల ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుతం బ్రాండ్ విభజన పూర్తికాలేదని, నాణ్యత పరంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
పురపాలక సంఘం ఆర్మూర్, జిల్లా: నిజామాబాద్
టెండర్ నోటీస్
E1/23/MCA/2025-26 Date: 07-03-2026

ఆర్మూర్ పురపాలక సంఘానికి సంబంధించి ఇంటేక్ వెల్ వద్ద జలాలపుర్ నగల 150 హెచ్.పి మోటార్ మరమ్మత్తులు చేయించుటకు, రంజన్ పండగ రోజు పట్టణములోని ఈద్గాల వద్ద టెంట్లు మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయుటకు, (01) నుండి (36) వార్డులలో అవసరమున్న ప్రదేశాలలో వీధి దీపములు ఏర్పాటు చేయుటకు మరియు హైమాస్ట్ పోల్స్‌లకు అవసరమగు డ్రైవర్స్ & యం.సి.పి.సి.బిలు కొనుగోలు చేయుటకు గాను టెండర్లు కోరుచున్నాము. మిగిలిన వివరాల కొరకు తెలంగాణ ఇ-ప్రొక్యుర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ https://tender.telangana.gov.in లో లేదా పురపాలక సంఘ కార్యాలయము నందు పని వేళల్లో మున్సిపల్ ఇంజనీర్ గారిని సంప్రదించగలరు.

సం/- కమీషనర్, పురపాలక సంఘం, ఆర్మూర్
DIPR RO No. 16562-PP/CL/ADVT/1/2025-26 Date: 07-03-2026

దర్శించండి తరించండి
శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము, ధర్మపురి, జగిత్యాల జిల్లా.
శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములు (జాతర) ఆహ్వానము
తేదీ: 27.02.2026 నుండి 11.03.2026 వరకు అత్యంత వైభవముగా జరుగును

బ్రహ్మోత్సవముల ముఖ్య కార్యక్రమములు
తేదీ: 28.02.2026 శనివారము రోజున "శ్రీస్వామి వారల కళ్యాణోత్సవములు"
తేదీ: 03.03.2026 మంగళవారం రోజున చంద్రగ్రహణం సందర్భంగా ఉ.6.00గం.ల నుండి 7.00గం.ల వరకు "శ్రీలక్ష్మీ (యోగ) నరసింహస్వామి వారి రథోత్సవము"
తేదీ:04.03.2026 బుధవారం రోజున మ.3.00గం.లకు కోవేలు (పుష్పపుష్కరిణిలో) "శ్రీభద్ర నరసింహస్వామి వారి తెప్పోత్సవము, రథోత్సవము"
తేదీ: 05.03.2026 గురువారం రోజున మ.3.00గం.లకు కోవేలు (పుష్పపుష్కరిణిలో) "శ్రీ వేంకటేశ్వరస్వామి వారి తెప్పోత్సవము, రథోత్సవము"
తేదీ: 08.03.2026 ఆదివారం రోజున మ.3.00గం.లకు "రథోత్సవము"
తేదీ:09.03.2026 సోమవారం నుండి 11.03.2026 బుధవారము వరకు రా.9.00గం.లకు శ్రీ స్వామి వారల నికాంతోత్సవములు

ముఖ్య అతిథి: మాన్యశ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు

జిల్లా బ్రహ్మోత్సవములలో పాల్గొనగ విశిష్ట అతిథులు:
గౌ॥శ్రీమతి కొండ సురేఖగారు రాష్ట్ర దేవాదాయ-ధర్మదాయశాఖ మాత్యులు
గౌ॥శ్రీ అర్మూరి లక్ష్మణ్ కుమార్ గారు రాష్ట్ర ఎస్.సి.సి. సంక్షేమ శాఖామాత్యులు
గౌ॥శ్రీ గడ్డం వంశీకృష్ణగారు పార్లమెంట్ సభ్యులు, పెద్దపల్లి

గమనిక: బ్రహ్మోత్సవములు (జాతర) సందర్భముగా ప్రతిరోజు స్థానిక లడ్డాపేట్ సంఘం, వర్తక సంఘం, స్వర్ణకార సంఘాల, భక్తుల సహకార సహకారములతో ఉంచి అన్నదానము జరుపబడును. ఇట్టి అన్నదానమునకు నగు పంట ధన, వస్తు రూపేణా విరాళములు చెల్లించి రశీదు పొందగలరని కోరుచున్నాము.

శ్రీ అన్న యోధులు, అధ్యక్షులు
గౌరవాధ్యక్షులు:
శ్రీ లింగాపురం పోచయ్య, శ్రీనివాస యోధులు, శ్రీ మందుల మల్లేష్, శ్రీ వేదుమాల శ్రీధర్
శ్రీ రాజర్ల సాయిబాబా, శ్రీ పృథ్వీరాజ్ గజిట్, శ్రీ సంగిరి శివప్రసాద్,
శ్రీమతి పొన్నాల పాపమ్మ, శ్రీ అన్న పవార్, శ్రీ నేర్ల శ్రీనివాసాచారి (ఎస్.కె.ఇంజినీర్ పెంబర్)
అధ్యక్షులు & సభ్యులు
సహకార కమిషనర్ & కార్యనిర్వహణాధికారి (ఎస్.జి.పి)
జాతీ సోమవారం: సమాజాల పాలన సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం


సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
सेन्ट्रल बैंक ऑफ इंडिया
Central Bank of India
1911 से आपके लिए "सेंट्रल" "CENTRAL" TO YOU SINCE 1911
ప్రాంతీయ కార్యాలయం, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్, 500095. కాంటాక్ట్: 9390248401
ఇ-వేలం అమ్మకపు నోటీసు
(SARFAESI చట్టం 2002 క్రింద)

అనుబంధం-4-ఎ (రూల్ 8(6) లోని నిబంధనలను చూడుము)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా క్రింద వివరించిన స్థిరాస్తిని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/కుదువ పెట్టగా, వాటిని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా భౌతికముగా స్వాధీనము చేసుకుని, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి రావల్సిన బకాయి మొత్తాన్ని వసూలు చేసుకొనుటకు తేది 23/03/2026న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" "ఏది ఎలా ఉందో అలానే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వేలం చేయబడుతున్న ఆస్తి యొక్క రిజర్వు ధర మరియు బయానా సంబంధిత ఆస్తుల వివరాలకు ఎదురుగా తెలుపబడి ఉన్నవి.

క్ర. సం.	రుణగ్రహీతల / హామీదారుల / తనఖాదారుల పేరు మరియు బ్రాంచ్ యొక్క సంప్రదింపు వివరాలు	స్థిరాస్తుల వివరణ/ స్వాధీనత రకం	అధీకృత అధికారి పేరు & సంప్రదింపు నెం.	డిమాండ్ నోటీసు తేదీ & గడువు మొత్తం	రిజర్వ్ ధర 10% బయానా సెంపదల మొత్తం
1	మెస్సర్స్ రాధిక ఎంటర్‌ప్రైజెస్ శ్రీ కోట్లురే రమేష్ నిరంజన్ (రుణగ్రహీత/ప్రొప్రైటర్) శ్రీమతి కె ఎస్ రాధిక (హామీదారు) బ్రాంచ్: సీతాఫల్‌మండి, శ్రీ ఎస్ సురేష్ బాబు, బ్రాంచ్ హెడ్, కాంటాక్ట్ నెం. 6304903746	తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి, మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, సీతారాం నగర్ వద్ద ఉన్న విల్లర్ల పై ఆర్సిసి రూఫ్ 605 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో 237.00 చ.గ.లలోని 79.00 చ.గ.లు లేదా 66.04 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి దామాషా అవిభాజ్య వాటాతో సర్వే నెం.109 మరియు 111లోని ఫ్లాట్ నెం.24లోని నెం. 32-77/17/7 గల ఇంటి యొక్క మొదటి అంతస్తు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఇం.నం.32-77/20 (ఎస్ఆర్ 341), దక్షిణం: ఇం.నం.32-77/19/11 (ఎస్ఆర్ 343), తూర్పు: పొరుగువారి ఫ్లాట్ మరియు పశ్చిమం: 25'-0" వెడల్పు రోడ్డు (భౌతిక స్వాధీనత)	శ్రీ గగన్ కె. మిశ్రా & 6304903743	08-05-2024 Rs. 21,05,829.00 + పన్నీ + ఇతర ఛార్జీలు	Rs.38,39,200.00 Rs.3,83,920.00 Rs.50,000.00

ఇ-వేలం తేదీ: 23-03-2026 సమయం: మ.02:00 గం.ల నుండి సా. 05:00 గం.ల వరకు 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

వేలం బ్యాంక్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ https://baanknet.com (PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ద్వారా నిర్వహించబడుతుంది. బిడ్డర్ తన మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్-ఐడిని ఉపయోగించి ఇ-వేలం ప్లాట్‌ఫామ్ https://baanknet.com/ లో నమోదు చేసుకోవలెను. ఇ-ఇన్వైస్‌లో భాగంగా పత్రాలను స్కిమ్ ధృవీకరిస్తుంది. ఆసక్తిగల బిడ్డర్లు/కొనుగోలుదారులు వేలం సమయానికి ముందు/ఆలోగా ఆన్‌లైన్ విధానము (అనగా NEFT/Transfer/UPI/గెట్ బ్యాంకింగ్) ఉపయోగించి బయానా మొత్తాన్ని అతని గ్రేలాల ఇఎండి వాలెట్‌లో జమచేయవలెను. అతని వాలెట్‌లో తగినంత బయానా ఉన్న తర్వాత మాత్రమే, ఆసక్తిగల బిడ్డర్ ఇ-వేలం తేదీన బిడ్ చేయగలరు. బిడ్డర్ యొక్క గ్రేలాల వాలెట్ బిడ్డింగ్ సమయంలో తగినంత బ్యాలెన్స్ (>=EMD amount) కలిగి ఉండవలెను. వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు www.centralbankofindia.co.in సెక్యూర్డ్ క్రెడిటర్ లేదా వేలం ప్లాట్‌ఫామ్ https://baanknet.com (PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ఇమెయిల్: support.baanknet@psballiance.com లో అందించిన లింక్‌ను రెఫర్ చేయగలరు. అమ్మకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సూచించబడిన రూల్స్/ నిబంధనలకు లోబడి ఉండును. అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయినప్పటికీ, కాగోరు బిడ్డర్లు వారి బిడ్‌ను దాఖలు చేసే ముందు వేలంలో ఉంచిన ఆస్తి/ఆస్తుల యొక్క టైటిల్, తాకట్టు రుణభారములు మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు సంబంధించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవలెను. ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఏదైనా నిబద్ధతను లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు దానిని ఏర్పరుస్తుందని భావించబడదు. బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ తాకట్టు రుణభారాలతో అస్తి విక్రయించబడును. థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏ రూపములోను బాధ్యత వహించరు.

SARFAESI చట్టం, 2002లోని రూల్ 8(6) & 6(2) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు

ఏదైనా రుణగ్రహీత మరియు హామీదారు నుండి పన్నీ మరియు ఖర్చుతో వసూలు చేయబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిలను వసూలు చేయడానికి స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు బిడ్‌లో పాల్గొనవల్